క్లుప్తంగా

నేడు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

దేవరపల్లి: యర్నగూడెంలోని అలమేలు మంగా పద్మావతీ దేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీకాకొళపు కాశీ విశ్వనాథం, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణ, సప్త కలశారాధన, పంచామృతాలు, నవరస ఫలాలు, సుగంధ ద్రవ్యాలతో స్వామి వారికి విశేషాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. తులసీదళాలతో సహస్రనామార్చన చేస్తారు. ఉదయం 10 గంటలకు లక్ష్మీ వేంకటేశ్వర హవనం, సాయంత్రం 5 గంటలకు లక్ష్మీదేవి ప్రీతిగా ఐశ్వర్య లక్ష్మీ హోమం, మహా పూర్ణాహుతి, రాత్రి 7 గంటలకు లోక కల్యాణార్థం కన్నుల పండువగా కల్యాణోత్సవం నిర్వహిస్తామని కాశీ విశ్వనాథం తెలిపారు.

వార్షిక ప్రణాళికపై నేడు శిక్షణ

ఉండ్రాజవరం: గ్రామ పంచాయతీల్లో 2025–26 ఏడాదికి గానూ వార్షిక ప్రణాళికపై గురువారం ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామారావు బుధవారం తెలిపారు. ఈ శిక్షణకు మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు నేడు శిక్షణ

నిడదవోలు రూరల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు సమిశ్రగూడెం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. 2025–26 గ్రామ పంచాయతీ ప్రణాళిక, మండల పరిషత్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలపై ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

రేపు వైఎస్సార్ సీపీ సమావేశం

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ మండల నాయకులు, కార్యకర్తల సమావేశం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు తన నివాసం వద్ద నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. దీనికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, గోపాలపురం నియోజకవర్గ కన్వీనర్, మాజీ హోం మంత్రి తానేటి వనిత, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, పార్లమెంటరీ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎంపీపీ బంక జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ముప్పిడి లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరవుతారని వివరించారు. మండలంలో కొత్తగా ఎంపికైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షుల పరిచయ కార్యక్రమం ఈ సందర్భంగా ఉంటుందన్నారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

ఉండ్రాజవరం: మండలకేంద్రం ఉండ్రాజవరం నిమ్మతోటలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాసు, బాధితులు బుధవారం తెలిపిన వివరాల మేరకు ఉండ్రాజవరం నిమ్మతోటలో నివాసం ఉంటున్న సీపాని చిరంజీవి, అతని భార్య విజయలక్ష్మి మంగళవారం ఉదయం ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనుక గేటు నుంచి చొరబడ్డారు. బీరువా పగలగొట్టి అందులో ఉన్న రూ.5 లక్షల నగదు, 10 కాసుల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. సీపాని విజయలక్ష్మి ఇంటికి రావడంతో తలుపులు తీసి ఉండటంతో పాటు బెడ్‌రూమ్‌లో బీరువా తెరిచి ఉండటం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని సీఐ తిలక్, ఎస్సై శ్రీనివాసరావు పరిశీలించారు. క్లూస్‌టీం వచ్చి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్వయం ఉపాధి సోపానం రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాళ్లపూడి: స్వయం ఉపాధి సోపానం కింద బీసీ, కాపు, ఇతర కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చునని ఎంపీడీవో వెంకట రమణ తెలిపారు. 2024–2025 ఏడాదికి గానూ వెనుకబడిన తరగతులు, బీసీ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, కాపు, తెలగ, బలిజ కులాలకు చెందిన వారు కార్పొరేషన్ ద్వారా బ్యాంక్ రుణాలు పొందడానికి యూనిట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడిగా కాశీకృష్ణ

దేవరపల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి జాతీయ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా దేవరపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీకాకొళపు కాశీకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జి.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నై కేంద్రంగా పరిరక్షణ సమితీ జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు కాశీకృష్ణ తెలిపారు. ఆర్యవైశ్య సంఘంలో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ఎన్నో పదవులు చేపట్టి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాశీకృష్ణకు పలువురు అభినందనలు తెలిపారు. పరిరక్షణ సమితి తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కాశీకృష్ణకు వేణుగోపాల్ సూచించారు.


యర్నగూడెం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేస్తున్న తానేటి వనిత, పార్టీ నేతలు


అనంతపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న నాయకులు


పెద్దేవంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు


బ్రాహ్మణగూడెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు


నిడదవోలులో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బాలరాజు, నాయకులు

జగనన్న పాలనలో పేదలకు న్యాయం

- వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ మంత్రి వనిత
- దివంగత మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల పాలనలో వారు అనేక కష్టాలు పడుతున్నారని రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి, పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత అన్నారు. వైఎస్సార్ సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం మండలంలోని యర్నగూడెంలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జగనన్న ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో చక్కని పరిపాలన అందించారన్నారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు బాధలు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. ప్రతి నిమిషం ప్రజలు జగనన్న పాలనను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, పార్టీ శ్రేణులంతా ఐక్యతతో, క్రమశిక్షణతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా అందరం సైనికుల్లా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు 15 ఏళ్లుగా క్రమశిక్షణతో కొనసాగుతున్నట్టు వివరించారు. అధికారంలో లేకపోయినా, పార్టీ కోసం ఎల్లవేళలా తనకు మద్దతుగా ఉండాలని కోరారు. దివంగత మహానేత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం ఏం చేశారో, అంతకుమించి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను జగనన్న అందించారని వివరించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం పార్టీ ద్వారా ఎండగడుతూ, ప్రజల తరఫున పోరాటం చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ రాష్ట్రానికి జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా చేసుకునే వరకూ కార్యకర్తలు, ప్రజలు తీవ్రంగా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకా తిరుమల మండలాల అధ్యక్షులు కూచిపూడి సతీష్, వెల్లంకి సుబ్రహ్మణ్యం, ప్రతాపనేని వాసుబాబు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు మేడిబోయిన గంగరాజు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, ఏఎంసీ మాజీ చైర్మన్లు గన్నమని జనార్దనరావు, నరహరిశెట్టి రాజేంద్రబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాలి వేణు, ద్వారకా తిరుమల మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, కొనకళ్ల సీతామహాలక్ష్మి, కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మద్దూరి నాగేశ్వరరావు, బంకా అప్పారావు, నరహరిశెట్టి సుధాకర్, ముప్పిడి వెంకటర్నం, ఉప సర్పంచ్ నరహరిశెట్టి దొరబాబు, నాలుగు మండలాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


యర్నగూడెంలోని పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తానేటి వనిత


యర్నగూడెం బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తానేటి వనిత, పార్టీ నేతలు

జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

నిడదవోలు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయయంలో బుధవారం పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ పెరవలి మండల కన్వీనర్ వీరమళ్లు సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల చల్లని దీవెనలు, అన్ని వర్గాల నుంచి వెల్లువెత్తుతున్న ప్రజాదరణతో అధికారంలో ఉన్నా లేకపోయినా వైఎస్సార్ సీపీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. సీనియర్ నాయకులు, కౌన్సిలర్ కామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు, కౌన్సిలర్ ఎస్‌కే వజీరుద్దీన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజాదరణ పొందిందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆరుగొళ్లు వెంకటేశ్వర్లు, దాకే అనిల్‌కుమార్, గుర్రం జేమ్స్, మొదలవలస నాని, యాళ్ల రామారావు, బట్టు వెంకటరత్నం, కొయ్యే సుభాష్ చంద్రబోస్, ఆలమూరి రాజశేఖర్, తోలేటి కోటి, పాతాళ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల మండలంలో..

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. అనంతపల్లి బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా యువత పోరు ధర్నాకు తరలివెళ్లారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జాదుల దుర్గారావు, నాయకులు బళ్ల నాని, ప్రత్తి మురళీకృష్ణ, వీరమళ్ల వెంకటేశ్వరరావు (పండు), వలిరెడ్డి అర్జున్, ప్రత్తి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి పూలమాలలు వేశారు. పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. పెద్దేవంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తిరిగిపల్లి వెంకటరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మైలవరపు రాధాకృష్ణ, బట్టు సుబ్బారావు, కొయ్యే శ్రీను, కోడి గంగారావు, చేమకూరి సత్యనారాయణ, తిగిరిపల్లి సుబ్బారావు, గెడ్డం వెంకటేష్, బట్టు బాలాజీ, గణశాల నవీన్ తదితరులు పాల్గొన్నారు. పోచవరంలో మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చాగల్లు: మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చాగల్లులోని పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ మట్టా వీరాస్వామి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గండ్రోతు సురేంద్రకుమార్, మండల పార్టీ అధ్యక్షులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, మండల పార్టీ గౌరవాధ్యక్షులు జుట్టా కొండలరావు, వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బ్రాహ్మణగూడెంలో మెయిన్ రోడ్‌లో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఉండవల్లి శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పొన్నాడ సింహాద్రి, పార్టీ నాయకులు ఆత్కూరి కృష్ణ, ఉసురుమర్తి సుబ్బారావు, ప్రత్తిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. చిక్కాల, నందింగంపాడు, ఊనగట్ల, కలవలపల్లి, గౌరిపల్లి తదితర గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకగా జరుపుకున్నారు.

కూటమి అబద్ధపు హామీలపై ఉద్యమిద్దాం

మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ఉద్యమ బావుటా ఎగురవేద్దామని రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాటం సాగించేందుకు వైస్సార్ సీపీ శ్రేణులు సిద్ధం కావాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద బుధవారం పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి రూ.4.28 లక్షల కోట్ల సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ప్రజలకుం వైఎస్సార్ సీపీ నాయకులు అండదండగా నిలవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంతమణి రమేష్‌బాబు, ఎంపీపీలు మట్టా వీరాస్వామి, జొన్నకూటి పోసిరాజు, మండల పార్టీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభొట్టి శ్రీనివాస్, ఉప్పులూరి సూరిబాబు, సర్పంచ్‌లు మట్టా వెంకట్రావు, మట్టా శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీనివాస్, నాయకులు గంధం శేషసాయి, పిట్టా శ్రీనివాస్, ఉండవల్లి శ్రీనివాస్, పరిమి సోమరాజు, చిట్టూరి అన్నవరం, నగ్గళ్లపాటి శ్రీనివాస్, చొప్పా అప్పలనాయుడు, దేవగుప్తాపు లక్ష్మణరావు, కవల నాగేశ్వరరావు, కొయ్య దుర్గారావు, మాసా ఆనంద్, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.


కొవ్వూరు పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నిడదవోలు రైల్వే స్టేషన్‌ను సందర్శించిన జీఎం

అమృత్ భారత్ పథకంలో భాగంగా చేపడుతున్న పనుల పరిశీలన

నిడదవోలు: నిడదవోలు జంక్షన్ రైల్వే స్టేషన్‌లో బుధవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పర్యటించారు. రాజమండ్రి నుండి ప్రత్యేక రైలులో మధ్యాహ్నం 12.45 గంటలకు నిడదవోలు రైల్వేస్టేషన్‌కు వచ్చిన ఆయన మూడో నెంబరు ఫ్లాట్ ఫాంలో పర్యటించారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రతా ప్రమాణాలతో పాటు అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.27 కోట్ల వ్యయంతో చేపడుతున్న రైల్వే స్టేషన్ విస్తరణ, ఆధునీకరణ పనులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న 4,5 ప్లాట్‌ఫాంలకు అదనపు నిధులు అవసరమని ఆర్‌వీఎన్ఎల్ సంస్థ ప్రతినిధులు జీఎంను కోరారు. కార్యక్రమంలో డీఆర్‌ఎం నరేంద్రపాటేల్, రైల్వే చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ పద్మజ, స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీరామరెడ్డి, సీనియర్ సెక్షన్ ఇంజినీరు రవికిషోర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


రైల్వే స్టేషన్‌లో పనులను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్

సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల హాల్టుకు వినతి

నిడదవోలు జంక్షన్ రైల్వేస్టేషన్‌లో సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టు కల్పించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, సీపీఎం నాయకులు జువ్వల రాంబాబుతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా నిడదవోలు నుంచి భీమవరం, నరసాపురం ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు విన్నవించారు.

నిలిపేసిన గృహ నిర్మాణాలకు రూ.50వేల ఆర్థిక సాయం

పెరవలి: సగంలో నిలిచిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయటానికి ఎస్సీ, బీసీ కులాలకు చెందిన లబ్ధిదారులకు రూ.50 వేలు చెప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని హౌసింగ్ డీఈ విక్టర్ బాబు సూచించారు. పెరవలి మండలం కానూరులో సగంలో నిలిచిన ఇళ్ల లబ్ధిదారులతో బుధవారం సమావేశం నిర్వహించి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 266 ఇళ్లు సగంలో నిలిచిపోయాయన్నారు. నిర్మాణాలను మధ్యలో నిలిపేసిన వారిలో ఎస్సీలు 119 మంది, ఎస్టీలు 8 మంది, బీసీలు 139 మంది లబ్ధిదారులు ఉన్నారని వీరందరికీ ప్రభుత్వం నుంచి తలా రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ జోగారావు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పదో తరగతి ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్‌లో భద్రం

నల్లజర్ల: ఈనెల17 నుంచి నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలు బుధవారం నల్లజర్ల పోలీస్ స్టేషన్‌కు చేరాయి. రూట్ ఆఫీసర్ ఎంఈఓ–1 వై.సత్యనారాయణ ప్రత్యేక భద్రత నడుమ వీటిని తీసుకువచ్చి ప్రశ్నాపత్రాల నిర్వహణ అధికారులు (కస్టోడియన్లు) గోపి గోవర్ధన్, హేమంత్ కుమార్‌కు అప్పగించారు. వీటన్నింటినీ ఏరోజు పేపర్లు ఆరోజు తీసుకునే విధంగా ట్రంకు పెట్టెల్లో భద్రపరిచి సీలు వేసి పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

దేవరపల్లి: రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ దేవరపల్లి మండలంలోని పలు సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ వసతి గృహాలను బుధవారం సందర్శించారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని దేవరపల్లిలోని బీసీ బాలికలు, బాలుర వసతి గృహాలు, చిన్నాయగూడెం, దుద్దుకూరులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూను తనిఖీ చేశారు. చిన్నాయగూడెం వసతి గృహంలో బాలికలతో కలసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

కొవ్వూరు: ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ బుధవారం జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాల లు, రేషన్ షాపులు, చాగల్లులో ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేశారు. పట్టణంలోని రాజీవ్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్‌లో అవకతవకలు గుర్తించారు. అక్కడి కార్యకర్తకు మెమో ఇవ్వాలని ఐసీడీఎస్ పీడీ విజయకుమారిని ఆదేశించారు. దేవరపల్లిలో బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించి మెను ప్రకారం ఆహారం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ ఇన్‌చార్జ్ డీహెచ్‌వో నాగ ఆంజనేయులు, పౌర సరఫరాల డీఎం రాధిక, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి విజయ కుమారి, సీడీపీవో మమ్మి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఘనంగా మదన గోపాలుని కల్యాణం

తాళ్లపూడి: తాళ్లపూడిలో పెళ్లిళ్ల దేవుడిగా ప్రసిద్ధి చెందిన రుక్మిణీ సత్యభామా సమేత జగన్మోహిని మదన గోపాల స్వామి కల్యాణ మహోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో సుమారు 5 వేల మంది భక్తులు పాల్గొన్నారు.

కూటమి దగాపై నిరసన సెగ

- ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై హోరెత్తిన యువత
- రాజమహేంద్రవరం తరలివెళ్లిన విద్యార్థులు
- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో యువత పోరు విజయవంతం

కొవ్వూరు: విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి వైఎస్సార్ సీపీ ఇచ్చిన పిలుపు మేరకు రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి కొవ్వూరు నుంచి భారీగా జనం తరలివెళ్లారు. పట్టణంలో పార్టీ కార్యాలయం నుంచి బుధవారం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు సారథ్యంలో పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లపై ర్యాలీగా తరలి వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వత వైఎస్సార్ సీపీ చేపట్టిన తొలి ఆందోళనకు విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నలు మూలల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువత తరలి వచ్చారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంతమణి రమేష్ బాబు, ఎంపీపీలు మట్టా వీరాస్వామి, జొన్నకూటి పోసిరాజు, మండల పార్టీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభొట్టి శ్రీనివాస్, ఉప్పులూరి సూరిబాబు, సర్పంచ్‌లు మట్టా వెంకట్రావు, మట్టా శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీనివాస్, నాయకులు గంధం శేషసాయి, పిట్టా శ్రీనివాస్, ఉండవల్లి శ్రీనివాస్, పరిమి సోమరాజు, చిట్టూరి అన్నవరం, నగ్గళ్లపాటి శ్రీనివాస్, చొప్పా అప్పలనాయుడు, దేవగుప్తాపు లక్ష్మణరావు, కవల నాగేశ్వరరావు, కొయ్య దుర్గారావు, మాసా ఆనంద్, కౌన్సిలర్‌లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


రాష్ట్ర మాజీ హోం మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమానికి తరలివెళుతున్న పార్టీ శ్రేణులు


కొవ్వూరు నుంచి మోటారు సైకిళ్లపై ర్యాలీగా వెళుతున్న తలారి వెంకట్రావు, పార్టీ శ్రేణులు

చాగల్లు: రాజమహేంద్రవరం కలెక్టరెట్ వద్ద వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన యువత పోరు నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు సారథ్యంలో చాగల్లు మండలం నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ మట్టా వీరాస్వామి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలంటూ ఎన్నికల ముందు ప్రకటించిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను విస్తృతంగా అందించారన్నారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీ యంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణం చెల్లించాలని, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కుదప రాంబాబు, మట్టా వెంకట్రావు, తాళ్లూరి సత్యనారాయణ, మద్దిపాటి శ్రీరామమూర్తి, ఉండవల్లి శ్రీనివాస్, కొయ్యలమూడి విజయలక్ష్మి, ఉన్నమట్ల బ్రాహ్మానందం, గెడ్డం సురేష్ తదితరులు ఉన్నారు.

యువత పోరుకు భారీగా తరలిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

దేవరపల్లి: విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం వినిపించడానికి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరు కార్యక్రమానికి గోపాలపురం నియోకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు బుధవారం భారీగా తరలివెళ్లారు. మాజీ హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత ఆధ్వర్యంలో యర్నగూడెంలోని పార్టీ కార్యాలయం నుంచి రాజమహేంద్రవరం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, వివిధ విభాగాల నియోజకవర్గ, మండలాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.